క్లుప్తంగా

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు : తన్నీరు

జగ్గయ్యపేట అర్బన్: మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ నాయకులు అధికారబలంతో రిగ్గింగ్ చేసి గెలిచారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎంత అపహాస్యానికి గురైందో ఒంటిమిట్ట, పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలే నిలువెత్తు నిదర్శనమని విమర్శించారు. టీడీపీ గూండాలు దాడులు చేసి గాయపడిన వైఎస్సార్ సీపీ వారిపైనే తిరిగి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు.

అమ్మవారికి విశేష పూజలు

కంచికచర్ల: శ్రావణ శుక్రవారం సందర్భంగా స్థానిక మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో అర్చకుడు కాకాని పవన్‌కుమార్ బాబీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి గాజుల అలంకరణ చేసి మహన్యాసపూర్వక, నీరాజన మంత్ర పుష్పములు, అష్టోత్తర పూజలు చేశారు. 22వ తేదీ వరకు అమ్మవారికి విశేషమైన పూజలతోపాటు అష్టలక్ష్మీ హోమం నిర్వహిస్తున్నట్లు అర్చకుడు తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పెనుగంచిప్రోలు:గ్రామంలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని సూచించారు. కార్యదర్శి కె శ్యామ్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు కుక్కల నిరోధకానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉపసర్పంచ్ బాడిశ పాపారావు, వార్డు సభ్యురాలు జి.రాంబాయి. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కళ్లజోళ్లు పంపిణీ



కంచికచర్ల:స్థానిక సంస్కృతి విద్యామందిర్ ఇంగ్లిష్ మీడియం స్కూల్‌లో శుక్రవారం పది మంది విద్యార్థులకు లయన్స్‌క్లబ్ సౌజన్యంతో కళ్లజోళ్లు అందజేశారు. ఈసందర్భంగా కంచికచర్ల లయన్స్‌క్లబ్ ప్రతినిధి డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు మాట్లాడుతూ చికిత్స చేయలేని అధిక రక్త పీడనం కారణంగా కంటి సమస్యలు వస్తాయన్నారు. విద్యార్థుల కంటిచూపుపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రిన్సిపాల్ ఎం.అనూరాధ, కరస్పాండెంట్ ఎం.రమేష్, హర్ష, లయన్స్‌క్లబ్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సాయం



పెండ్యాల(కంచికచర్ల): మండలంలోని పెండ్యాలలో జీసస్ క్రైస్ట్ ప్రేయర్ టవర్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా నలుగురు విద్యార్థులకు కలిపి రూ.17వేలను ఆర్థిక సాయంగా అందజేశారు. కార్యక్రమంలో బిషప్ డాక్టర్ గోసంగి జాన్‌బాబు, పాస్టర్ ఎం.జీవన్, జెసీబీటీఎం ఆలుమ్ని సభ్యులు, స్త్రీల మైత్రీ సభ్యులు, విశ్వాసులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

జగ్గయ్యపేటఅర్బన్: మహిళాభివృద్ధి కోసం అనేక పథకాలను అమలుచేస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తెలిపారు. స్త్రీశక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య), కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ప్రారంభించారు. టీడీపీ నాయకురాలు ఆచంట సునీత, కౌన్సిలర్లు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామరూరల్: మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య సూచించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం ఆమె స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, నాయకులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- మిన్నంటిన స్వాతంత్య్ర దిన సంబరాలు
- వాడవాడలా జాతీయజెండాల ఆవిష్కరణ

నందిగామటౌన్: ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే మనదేశ స్వాతంత్య్రమని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. నందిగామలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం, పాత కేవీఆర్ బస్టాండ్‌లో శుక్రవారం నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అరుణకుమార్ తొలుత పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయజెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా మనమంతా నడుచుకోవాలని సూచించారు.



నందిగామలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్, పక్కన వైఎస్సార్ సీపీ నాయకులు

రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు...

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా పాలన సాగిస్తోందని అరుణకుమార్ అన్నారు. ముఖ్యంగా రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, వాక్ స్వాతంత్య్రాన్ని కూడా హరించేలా అరాచక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని పాలనను ప్రజలు చూస్తున్నారన్నారు. నియోజకవర్గంలో సాగుతున్న విధ్వంసక, ఉన్మాద పాలనను ప్రజలు గమనిస్తున్నారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని సాగిస్తున్న చర్యలకు భవిష్యత్‌లో దీటుగా సమాధానం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కన్వీనర్లు మహ్మద్ మస్తాన్, మంచాల చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఓర్సు లక్ష్మి పాకాలపాటి కృష్ణ, ఎంపీపీ పెసరమల్లి రమాదేవి, నాయకులు వైఎస్ఎన్ ప్రసాద్, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, ఈశ్వరప్రగడ రంగారావు, దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, షేక్ ఖాలిక్, షేక్ యాకుబ్‌అలీ, షేక్ జాఫర్, షేక్ సుభాని, సూరె రామారావు, ఓర్సు జ్వాలా, కొండ, అయ్యదేవర కన్నబాబు, నాగమ్మ, జ్యోతి, విజయలక్ష్మి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: దేశానికి స్వాతంత్య్రం తీసుకువచ్చిన మహనీయుల త్యాగాలను మరువరాదని ఎంపీపీ మార్కపూడి గాంధీ పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు మండలంలోని అన్నిగ్రామాల్లో శుక్రవారం 79వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. పెనుగంచిప్రోలు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, మండల పరిషత్ కార్యాలయం, ఆసుపత్రిలో ఎంపీపీ గాంధీ, ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్మన్లు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎ.శాంతిలక్ష్మి, శ్రీతిరుపతమ్మ ఆలయం వద్ద ఈఓ బీహెచ్‌వీఎస్ఎన్ కిషోర్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అర్జున్, మండల సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు కోటేశ్వరి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏఓ రామసుబ్బారెడ్డి జాతీయజెండాలను ఎగురవేశారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, పాఠశాలల్లో టీచర్లు జాతీయజెండాలు ఎగురవేశారు. శ్రీతిరుపతమ్మవారి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఈఈ రమ, డెప్యూటీ ఎంపీడీఓ కె.సుబ్బారావు, ఎంఈవో డి.రవీంద్ర, వైద్యాధికారి నాగలక్ష్మి, ఏపీఓ జనార్దనరావు, పీఆర్ ఏఈ సుందరరామయ్య, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



జాతీయజెండాను ఎగురవేస్తున్న పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపూడి ఎంపీపీ గాంధీ

నందిగామ పట్టణంలో..

నందిగామరూరల్: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామాల్లో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయజెండాను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. నందిగామలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కె.బాలకృష్ణ, పోలీసుస్టేషన్‌లో సీఐ వైవీఎల్ నాయుడు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పెసరమల్లి రమాదేవి, మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, ఏసీపీ కార్యాలయంలో ఎస్ఐ అభిమన్యు జాతీయజెండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ ఆకుల హనుమంతరావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ సురేష్‌బాబు, కమిషనర్ లోవరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొని జెండావందనం చేశారు.

జగ్గయ్యపేట పట్టణంలో

జగ్గయ్యపేటఅర్బన్:స్వాతంత్య్ర దినోత్సవాన్ని శుక్రవారం జగ్గయ్యపేటలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. 31వ వార్డు విష్ణుప్రియనగర్‌లోని 150 అడుగుల స్థూపం వద్ద కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) జాతీయజెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ స్వాతంత్య్ర ఫలాలు అందరికీ సమానంగా అందినపుడే త్యాగధనుల ఆత్మకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.

పేటలోని కార్యాలయాల్లో..

స్థానిక మున్సిపల్ కార్యాలయం, జీవీజె జెడ్పీ బాలుర, బాలికల హైస్కూళ్లు, బీఆర్ అంబేడ్కర్ బాలికల, ఎస్టీ బాలుర గురుకులాల్లో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య జాతీయజెండాను ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర కమిషనర్ తులసి కృష్ణారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ మనోహర్, సర్కిల్ కార్యాలయంలో సీఐ వెంకటేశ్వర్లు, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ జి.రాజు, ఆర్అండ్‌బీ కార్యాలయంలో డీఈఈ పరశురామ్, ఏఈ నరేంద్ర, ప్రభుత్వాసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్, విజ్ఞాన్ హైస్కూల్‌లో డైరెక్టర్ తన్నీరు సుధారాణి జాతీయజెండాలను ఎగురవేశారు. అదేవిధంగా విజ్ఞాన్ విద్యాసంస్థలు, చేగు, తపోవన్, నారాయణ, శ్రీచైతన్య, లిటిల్ ఏంజెల్స్, జేఆర్సీ, విశ్వభారతి, గెంటేల శకుంతలమ్మ కళాశాల, అమ్మాజీ విద్యాసంస్థల్లో జెండావందనం చేశారు. అదేవిధంగా జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను, సీపీఐ కార్యాలయంలో ఆపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జూనెబోయిన శ్రీనివాసరావు జాతీయజెండాలను జెండాను ఆవిష్కరించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, సహాయ కార్యదర్శి పోతిపాక వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మెటికల శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శి భోగ్యం నాగులు, షేక్ కరీం, అసదుల్లా, ఏఐవైఎఫ్ నాయకులు కరిసె మధు, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో ..

వత్సవాయి: స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొలుసు రమాదేవి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జి.వెంకటేశ్వరరావు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి.ఉమామహేశ్వరరావు, ఎమ్మార్సీలో ఎంఈవో ఎల్.నాగరాజు జాతీయజెండాలను ఎగరవేశారు. గ్రామ సచివాలయాల వద్ద సర్పంచులు, సొసైటీ కార్యాలయాల వద్ద అధ్యక్షులు, పాఠశాలల్లో విద్యాకమిటీ చైర్మన్లు జెండా వందనం చేశారు. వత్సవాయిలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మక్కపేటలో ఎంఆర్‌టీ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో 79 అడుగుల జాతీయజెండా ప్రదర్శన ప్రత్యేకాకర్షణగా నిలిచింది. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, ఇన్‌చార్జి ఎంపీడీవో మాధవి, మండల వైస్ ఎంపీపీలు కొలికపోగు వెంకటేశ్వర్లు, కాటేపల్లి రామతులసి, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకరరావు, సర్పంచులు కొట్టె నగేష్, చావా దుర్గారాణి, మిట్టకోలు నరేష్, బాజీ, యేశపోగు శ్రీనివాస్, కొలుసు తిరుపతిరావు, ఆర్యవైశ్య సంఘ జిల్లా అధ్యక్షులు బొగ్గవరపు రాజారావు పాల్గొన్నారు.



జెండావందనం చేస్తున్న కంచికచర్ల ఎంపీపీ మలక్‌బషీర్, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రశాంతి

వీరులపాడు మండలంలో

వీరులపాడు: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జుజ్జూరులోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి జాతీయజెండాను ఎగురవేశారు. ఎంపీపీ మాట్లాడుతూ దేశస్వాతంత్య్రం కోసం అశువులు బాసిన మహనీయులను స్మరించుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. వీరులపాడు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అనిల్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్, ఉపాధి కార్యాలయంలో ఏపీవో వెంకటేశ్వరరావు, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో కెనడీ, పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, పాఠశాలల్లో ఉపాధ్యాయులు జాతీయజెండాను ఎగురవేశారు.

నందిగామ కోర్టు ఆవరణలో..

నందిగామరూరల్: స్థానిక కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సత్యలక్ష్మీ ప్రసన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నంద్రు బాబు విద్యాసాగర్, ఏపీపీ కాట్రు సత్యనారాయణ, మాజీ ఏపీపీ ఈశ్వరప్రగడ రంగారావు, న్యాయవాదులు సుంకర సూర్యనారాయణ, మన్నెం నారాయణరావు, దర్శి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో...

చిల్లకల్లు(జగ్గయ్యపేట): స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జగ్గయ్యపేట మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతోపాటు ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామాల్లో జాతీయజెండాలను ఎగురవేశారు.చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నితిన్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తోట సూర్య శ్రీనివాస్, ట్రైనీ ఎస్ఐ మణికంఠ, తిరుమలగిరి వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ఈవో సాంబశివరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రామ్‌కో, కెసీపీ, కోహెన్స్ కర్మాగారాల్లో ప్రెసిడెంట్‌లు జెండావందనం చేశారు. అనుమంచిపల్లిలో పానుగంటి త్రివేణి, మల్కాపురంలో ఉపసర్పంచ్ విద్యాసాగర్, గౌరవరం, బూదవాడ, పోచంపల్లిలలో సర్పంచ్‌లు ముత్తవరపు పావని, మణి, బూతుకూరి లక్ష్మీనాగిరెడ్డి, గండ్రాయిలో కొత్తపల్లి లూర్దుమేరీ, చిల్లకల్లు సచివాలయంలో ప్రత్యేకాధికారి నితిన్ జాతీయ జెండా ఎగరవేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా కమిటీ చైర్మన్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు



నందిగామ కోర్టు ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నంద్రు విద్యాసాగర్

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల: గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో గ్రామస్వరాజ్యం సాధించేలా పాలన సాగగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్రమకేసుల బనాయింపే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీ సభ్యురాలు వేల్పుల ప్రశాంతితో కలసి ఆయన జాతీయజెండాను ఎగురవేశారు. ఎంపీటీసీ సభ్యులు నన్నపనేని నరసింహారావు, మాడుగుల మధుబాబు, ఎంపీడీఓ బీఎం విజయలక్ష్మి, ఏపీఓ రమాదేవి, సూపరింటెండెంట్ ఆనందకమలకుమారి పాల్గొన్నారు.

ఆయా కార్యాలయాల్లో..

అదేవిధంగా నెహ్రూ బొమ్మ సెంటర్‌లో కాలవ పెదబాబు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నరసింహారావు, సీఐ కార్యాలయంలో సీఐ చవాన్, కేవీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ టెక్నాలజీలో కరస్పాండెంట్ కేవీ కృష్ణారావు, మహర్షి ఎడ్యుకేషన్ కాలేజ్‌లో కరస్పాండెంట్ షేక్ ఖాసీం, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ పి.విశ్వనాథం జాతీయజెండాను ఎరుగవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం. పాండు, దేవరకొండ గురవయ్య, అమర్లపూడి యోహాన్, కొఠారు పూర్ణచంద్రరావు, దేవిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని గండేపల్లిలో సర్పంచి బొక్కా రవికుమార్, మొగులూరులో వైస్ ఎంపీపీ బండి మల్లికార్జునరావు, చెవిటికల్లులో సర్పంచి బుడ్డి విజయలక్ష్మి, బత్తినపాడులో జంగా సంతోషరావు, ఎస్.అమరవరంలో సర్పంచి కోదాటి సీతారాం, కొత్తపేటలో సర్పంచి ప్రత్తిపాటి సునీత, ఆయా పాఠశాలల్లో చైర్మన్లు జెండాను ఎగురవేశారు. అమృతసాయి, మిక్, ఎంవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసి జెండావందనం చేశారు.



తిరుమలగిరిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఈవో సాంబశివరావు, సిబ్బంది



పేటలో స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తదితరులు



జెండావందనంలో పాల్గొన్న పెనుగంచిప్రోలు సర్పంచ్ పద్మకుమారి, సిబ్బంది



జెండావందనం చేస్తున్న ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఈఓ కిషోర్‌కుమార్ తదితరులు



నందిగామలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీవో కె.బాలకృష్ణ



వత్సవాయిలో జాతీయజెండా ఎగరవేస్తున్న ఎంపీపీ కొలుసు రమాదేవి



జుజ్జూరులో జాతీయజెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కోటేరు లక్ష్మి



చిల్లకల్లులో జెండావందనం చేస్తున్న ఎంపీడీవో నితిన్, అధికారులు, సిబ్బంది



చిల్లకల్లులో జెండా వందనం అనంతరం మాట్లాడుతున్న ఎస్ఐ తోట సూర్యశ్రీనివాస్



కంచికచర్లలోని నెహ్రూ బొమ్మ సెంటర్‌లో...

గాంధీజీ మార్గం ఆచరణీయం : తన్నీరు



పేట వైఎస్సార్ సీపీ ఆఫీసులో జెండా వందనం చేస్తున్న తన్నీరు నాగేశ్వరరావు, నాయకులు

జగ్గయ్యపేటఅర్బన్: జాతిపిత మహాత్మాగాంధీ ఆచరించి చూపిన అహింసా మార్గంలోనే ఏదైనా సాధించవచ్చునని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రస్తుతం అనేక దేశాలు ఈ విధానాన్ని ఆదర్శంగా తీసుకుని విజయపథంలో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. స్థానిక కోదాడ రోడ్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి తన్నీరు నాగేశ్వరరావు జాతీయజెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా తన్నీరు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్య్ర భారతావని శాస్త్ర సాంకేతిక రంగాలతోపాటు అన్నిరంగాల్లో పురోభివృద్ధి సాధిస్తోందన్నారు. అదేస్ఫూర్తితో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో భాగస్వాములవుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షుడు బూడిద నరసింహారావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శ్రీనివాసగౌడ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధానకార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర చేనేత విభాగం అధికార ప్రతినిధి పెంటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శివరాత్రి పృథ్వీ, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కంచికచర్ల మండలం మొగులూరులో...



గండేపల్లిలో గాంధీజీ, అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న సర్పంచి బొక్కా రవికుమార్

వైభవంగా వరలక్ష్మి వ్రతం

పెనుగంచిప్రోలు: శ్రావణమాసం నాలుగో శుక్రవారం సందర్భంగా పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని పూజలు చేశారుఅమ్మవారి విశేష అలంకరణ భక్తులకు ఎంతో ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ఈవో కిషోర్‌కుమార్, తహసీల్దార్ ఎ.శాంతిలక్ష్మి, ఈఈ ఎల్ రమ, జంగం శ్రీనివాసరావు, ఏఈ రాజు, పాలకవర్గ సభ్యులు కాకాని అలేఖ్య, బెజవాడ శ్రీనివాసరావు, పాలాది వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.



వరలక్ష్మీవ్రతంలో పాల్గొన్న మహిళలు, భక్తులు

నందిగామ మండలంలో

నందిగామరూరల్: అంబారుపేటలోని సత్యమ్మ అమ్మవారు గాజుల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈవో సీతారావమ్మ, భక్తులు పూజలు చేశారు. పల్లగిరిగట్టుపై ఉన్న త్రిశక్తిపీఠంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని రూ.10లక్షల కరెన్సీనోట్లతో ధనలక్ష్మి మాతగా అలంకరించారు. కుంకుమార్చనలు చేశారు.



గాజుల అలంకారంలో అమ్మవారు

ఉత్తమ అధికారులకు అవార్డులు

నందిగామరూరల్: ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ శుక్రవారం అవార్డులు అందజేసి అభినందించారు. ఉత్తమ అధికారులుగా ఎంపికైన నందిగామ తహసీల్దార్ సురేష్ బాబు, జగ్గయ్యపేట ఎంపీడీవో నితిన్, డివిజనల్ సర్వే ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామి, ఆర్డీవో కార్యాలయ ఏవో శ్రీరామకృష్ణ, జగ్గయ్యపేట మండల సర్వేయర్ అనూష్‌బాబు, గ్రామసర్వేయర్ కార్తీక్‌తో పాటు ఆయా శాఖలకు చెందిన 40మంది అధికారులకు ఆర్డీవో అవార్డులు అందజేసి అభినందించారు.



ఆర్డీవో బాలకృష్ణ నుంచి ఉత్తమ అధికారి అవార్డు అందుకుంటున్న జగ్గయ్యపేట ఎంపీడీవో నితిన్



ఆర్డీవో నుంచి అవార్డు అందుకుంటున్న జగ్గయ్యపేట మండల సర్వేయర్ అనూష్‌బాబు